
MRR 69 TV
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 136 | బుధవారం 9 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

## గొడ్డలి పార్టీ అధ్యక్షుడి
# అరాచకాలు

తండ్రే భరించలేకపోయారు

ప్రతీకారం తీర్చుకునేందుకు నిమిషం చాలు...

కానీ సహనంతో వ్యవహరిస్తా

నన్ను ఇబ్బంది పెట్టినట్టే... పవన్ కళ్యాణ్‌నూ వేధించారు

పి.గన్నవరం సభలో సీఎం చంద్రబాబు



**(అంకుశం, పి.గన్నవరం, ఆగస్టు 9):**

రాజకీయ కక్షలకు తాను ఎన్నడూ ప్రాధాన్యం ఇవ్వనని... ప్రజల కోసం... రాష్ట్రాభివద్ధి కోసం సహనంతో.. ఓపిగ్గా ఉండడం తనకు అలవాటని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విలువలతో కూడిన రాజకీయం, పేద ప్రజలకు మెరుగైన జీవితం, తెలుగుజాతి అభివద్ధి కోసం తాను నిరంతరం ఆలోచిస్తానని స్పష్టం చేశారు. మీ భూమి--మీ హక్కు కార్యక్రమంలో భాగంగా బుధవారం కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పండువారిపేటలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. దీంట్లో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి అచ్చెన్నాయుడు కొన్ని కీలకాంశాలను ప్రస్తావించారు. మూడేళ్ల క్రితం సీఎం చంద్రబాబును నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని... ఆ అక్రమ అరెస్ట్ జరిగి సెప్టెంబర్ 9కి సరిగ్గా మూడేళ్లు అయిందంటూ నాటి సంగతులను ఆవేదనతో ప్రస్తావించారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా నాడు జరిగిన అంశాలను బహిరంగ సభలో గుర్తు చేసుకున్నారు. నంద్యాలలో సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన సమయంలో మూడేళ్ల క్రితం సెప్టెంబరు 9న అర్ధరాత్రి వచ్చి తనను అరెస్టు చేస్తామని చెప్పారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఏ తప్పు చేయకపోయినా అర్ధరాత్రి పూట తనను అరెస్టు చేశారని తెలిపారు. తనపై ఉన్న ఆరోపణలు ఏమిటని ప్రశ్నిస్తే.. అరెస్టు చేసిన తర్వాత చెబుతామని చెప్పారని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన తనను ఉన్నపళంగా అరెస్టు చేసి రాజమహేంద్రవరం జైలుకు తరలించారని పేర్కొన్నారు. తన జీవితంలో ఎన్నడూ ఊహించని ఆ సంఘటన ఓ దుర్మార్గమైన వ్యక్తి ఆలోచనల వల్ల జరిగిందని వ్యాఖ్యానించారు. తాను 48 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, 31 ఏళ్ల క్రితమే తొలిసారి ముఖ్యమంత్రిగా- మిగతా2లో



# గోదావరి పుష్కరాలకు కొత్త రోడ్లు

రోడ్ల అభివృద్ధికి రూ. 300 కోట్లు మంజూరు

అర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి



**(అంకుశం, అమరావతి, సెప్టెంబరు 9):**

రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టనున్న గోదావరి పుష్కరాలు -- 2027కు తరలివచ్చే కోట్లాది మంది భక్తులకు అత్యుత్తమ, సురక్షితమైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆర్ -- బీ రహదారుల మరమ్మతులు, - మిగతా2లో



రీసర్వే 2.0తో రాష్ట్రంలో భూ వివాదాలన్నీ పరిష్కారం

పి.గన్నవరం 'మీ భూమి-- మీహక్కు' గ్రామ సభలో సీఎం చంద్రబాబు

# 16 లక్షల ఎకరాలు 22ఏ జాబితా నుంచి తొలగింపు

**(అంకుశం, పి.గన్నవరం, సెప్టెంబరు 9):**

సంక్షేమం, అభివద్ధి, సుపరిపాలనే మూల మంత్రాలుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రతి వారమూ ప్రజల మధ్యలోనే ఉంటున్నానని వెల్లడించారు. రాష్ట్ర సచివాలయానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో వెలుగు వచ్చేలా చేయటమే అసలైన సుపరిపాలన అని దానికి కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పండువారిపేటలో నిర్వహించిన మీ భూమి-- మీహక్కు గ్రామసభలో సీఎం పాల్గొని సీఎం ప్రసంగించారు. ప్రతి నెలలోనూ వీలైనన్ని సార్లు ప్రజల మధ్యకు వచ్చి బాగోగులు తెలుసుకుంటున్నానని అన్నారు. ప్రతినెలా మొదటి తేదీనే పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ప్రజల్ని కలుస్తూ వారి కష్ట సుఖాలను తెలుసుకుంటున్నానని అన్నారు. ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-- స్వచ్ఛాంధ్ర కింద నాలుగో శనివారం హాజరవుతున్నట్టు సీఎం వివరించారు. పీ4తో సామాజిక - మిగతా2లో



# దౌర్జన్యాలతో పాలకులు ఎప్పటికీ రాజ్యం చేయలేరు

స్థానిక ఎన్నికల్లో గట్టిగా నిలబడాలి

వైయస్‌ఆర్‌సీపీ జెండా ఎగరాలి

నాయకులు, కార్యకర్తల సమావేశంలో వైసీపీ అధినేత జగన్

పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు వైయస్ జగన్ దిశానిర్దేశం


(అంకుశం, తాడేపల్లి, సెప్టెంబర్ 9): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్‌ఆర్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడి పోరాడాలని వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వైయస్‌ఆర్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా- మిగతా2లో



ఇ--గవర్నెన్స్.. ఫైళ్ల పరిష్కారం..

# ఇదే అజెండా

రేపటి నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల సదస్సు




**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 9):**

10, 11వ తేదీల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్లతో - మిగతా2లో

# గొడ్డలి పార్టీ అధ్యక్షుడి అరాచకాలు..

-మొదటిపేజీ తరువాయి

బాధ్యతలు చేపట్టానని చంద్రబాబు అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని, పేద ప్రజలకు, తెలుగు జాతికి న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానని తెలిపారు. తనపై అనేకమంది ఆరోపణలు చేశారని, కోర్టులకు వెళ్లారని, అయితే తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయలేకపోయారని చెప్పారు. అదే తన నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాజకీయాలపై కుటుంబం ఆధారపడకూడదనే ఉద్దేశంతో 36 ఏళ్ల క్రితమే కుటుంబ వ్యాపారాన్ని ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. తాను ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో కుటుంబ వ్యాపారాన్ని తన సతీమణికి అప్పగించానన్నారు. తనకు ధన వ్యామోహం లేదని, తెలుగు జాతి బాగుండాలన్నదే నిరంతరం తన ఆలోచన అని స్పష్టం చేశారు. జైలులో ఉన్న సమయంలో తనకేం జరుగుతుందోనన్న ఆందోళనతో తెలుగు జాతి మొత్తం రోడ్లపైకి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. నేను జైల్లో ఉన్నప్పుడు నాకు సంఘీభావం తెలిపిన వారిని... నా గురించి ఆందోళన చెందిన వారిని జీవితాంతం గుర్తుంచుకుంటానని తెలిపారు. రాజమండ్రి జైల్లో ఉన్న తనను కలిసేందుకు... సంఘీభావం తెలిపేందుకు కొందరు అడ్డుపడినా హైదరాబాద్‌లో టెకీలు సైతం ముందుకు వచ్చి నిరసనలు తెలిపారని సీఎం చంద్రబాబు చెప్పారు. దేశవిదేశాల్లోని తెలుగు వారంతా స్పందించారన్నారు. ఇక నాడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపిన మద్దతును ఎన్నటికీ మరిచిపోలేనన్నారు. తనకు సంఘీభావం తెలిపేందుకు వస్తుంటే ఆయననూ అడ్డుకున్నారని చంద్రబాబు అన్నారు.



అయినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా పవన్ కల్యాణ్ తనకు సంఘీభావం తెలిపారని గుర్తుచేశారు. గత పాలకులు పెట్టిన కేసులను కోర్టులు కొట్టేశాయని, ఈడీ వంటి సంస్థలు కూడా ఇందులో ఏమీ లేదని తేల్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో అచ్చెన్నాయుడు వంటి నేతలను బలవంతంగా అరెస్టు చేసి వేధించారని, పవన్ కల్యాణ్ విశాఖ వెళ్లినప్పుడు ఆయన్ను అక్కడి నుంచి బలవంతంగా వెనక్కి పంపించారని అన్నారు. ఇలాంటి ఘటనలు గత పాలనలో ఎన్నో జరిగాయని సీఎం పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక ప్రతీకారం తీర్చుకోవాలంటే ఒక్క నిమిషం చాలని చంద్రబాబు అన్నారు. కానీ తాను ఆ పని చేయలేదని స్పష్టం చేశారు. తాను సహనంగా... ఓపిగ్గా ఉంటానని వెల్లడించారు. గత పాలకులు అంతగా వేధించినా... ఏం చేయలేకపోతున్నానని చాలా మంది అనుకుంటారని.. కానీ అది తన విధానం కాదన్నారు. జగన్‌ను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చదువుకోవడానికి అమెరికా పంపిస్తే.. తిరుగుటపాలో వచ్చేశాడని స్వయంగా వైఎస్ చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన కుమారుడిని ఎప్పుడూ ఏపీకి రానీయలేదని చంద్రబాబు అన్నారు. కొడుకుతో ఇబ్బందులు భరించలేక జగన్‌ను బెంగళూరులోనే ఉంచారని ఆయన తల్లి విజయమ్మ మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు చెప్పుకుని బాధపడ్డారని చంద్రబాబు నాటి సంగతులను గుర్తు చేశారు.

# దౌర్జన్యాలతో పాలకులు ఎప్పటికీ రాజ్యం చేయలేరు

-మొదటిపేజీ తరువాయి

పర్చూరు నియోజకవర్గ పరిస్థితులు, పార్టీ బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వచ్చే ఏడాది సెప్టెంబరు లేదా అక్టోబరు నుంచి తన పాదయాత్ర ప్రారంభమవుతుందని వైయస్ జగన్ తెలిపారు. పర్చూరు నియోజకవర్గం మీదుగా కూడా పాదయాత్ర సాగుతుందని చెప్పారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత చంద్రబాబు పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలన, చంద్రబాబు రెండున్నరేళ్ల పాలన మధ్య తేడాపై ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోందని వైయస్ జగన్ అన్నారు. ప్రతి కార్యకర్త సగర్వంగా ప్రజల ముందుకు వెళ్లి తమ ప్రభుత్వ పాలన గురించి చెప్పుకోగలిగేలా పాలన సాగించామని తెలిపారు. మ్యానిఫెస్టోకు ఒక అర్థం తీసుకొచ్చి 99 శాతం హామీలను అమలు చేసిన చరిత్ర వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వానిదని చెప్పారు. మ్యానిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి ప్రతి మాటకు కట్టుబడి పనిచేశామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని తెలిపారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోతో పాటు ప్రతి ఇంటికీ బాండ్లు పంపి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రతి ఏటా బడ్జెట్ సమయంలోనే పథకాలు, కార్యక్రమాల క్యాలెండర్‌ను ప్రకటించి అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని వైయస్ జగన్ అన్నారు. వ్యవస్థలో ఎప్పుడూ చూడని మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్, ప్రతి గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ప్రజల ఇంటి గడప వద్దకే తీసుకెళ్లామని చెప్పారు. రైతులు, పిల్లలు, మహిళలు, పేదలకు అందించే పథకాలను లంచాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా అమలు చేశామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు--నేడు ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివద్ధి చేశామని వైయస్ జగన్ తెలిపారు. మూడో తరగతి నుంచే టోఫెల్ శిక్షణ, ఆరో తరగతి నుంచి డిజిటల్ బోర్డులు, బైలింగ్వల్ టెక్స్‌ట్‌బుక్స్, ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామని చెప్పారు. ఆరోగ్యశ్రీలో ప్రొసీజర్ల సంఖ్యను 1,000 నుంచి 3,300కు పెంచామని, రూ.25 లక్షల వరకు వైద్యం అందించేలా పథకాన్ని విస్తరించామని తెలిపారు. ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్స్, నాడు--నేడు ద్వారా ఆస్పత్రుల అభివద్ధి, ఫ్యామిలీ డాక్టర్ విధానం తీసుకొచ్చామని చెప్పారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంతకాలతో ప్రతి ఇంటికీ బాండ్లు పంపి అనేక హామీలు ఇచ్చారని వైయస్ జగన్ అన్నారు. అమ్మ ఒడి, ఆడబిడ్డ నిధి, రైతులకు ఆర్థిక సాయం, చేయూత, నిరుద్యోగ భతి వంటి పథకాల పేరుతో భారీగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేదని విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికలు కార్యకర్తల ఎన్నికలని వైయస్ జగన్ అన్నారు. ప్రజలకు కార్యకర్తలు అండగా నిలుస్తారని, వారికి పార్టీ తోడుగా నిలవాలని చెప్పారు. అధికార దుర్వినియోగం, పోలీసు బలగాల ప్రయోగం వంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, వాటిపై ప్రజల్లో ఉన్న ఆగ్రహం భవిష్యత్ సాధారణ ఎన్నికల్లో వ్యక్తమవుతుందని తెలిపారు. పాలకుడు మంచి పనులు చేసి వాటిని ప్రజలకు చూపించి ఓట్లు అడగాలని, అప్పుడు ప్రజలు ఆదరిస్తారని వైయస్ జగన్ అన్నారు. అబద్ధాలు, దౌర్జన్యాలతో ఎల్లవేళలా పాలన సాగించలేరని స్పష్టం చేశారు. జరగబోయే కురుక్షేత్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా నిలబడి గట్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# రూ.269 కోట్ల ఆఫీస్ లీజు..

# ఐటీ కంపెనీ భారీ డీల్

గ్లోబల్ టెక్నాలజీ, కన్సల్టింగ్ సంస్థ యాక్సెంచర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్.. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో భారీ ఆఫీస్ లీజింగ్ డీల్ కుదుర్చుకుంది. థానేలోని హీరానందాని ఎస్టేట్‌లో ఉన్న 'సెంటారస్' కమర్షియల్ టవర్‌లో సుమారు 2.72 లక్షల చదరపు అడుగుల గ్రేడ్-ఏ కార్యాలయ స్థలాన్ని 10 ఏళ్లకు లీజుకు తీసుకుంది. ఈ ఒప్పందం మొత్తం విలువ దాదాపు రూ.269 కోట్లుగా ఉంది. నెలవారీ అద్దె సుమారు రూ.1.9 కోట్లుగా ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ కార్యాలయ స్థలం 'హౌస్ ఆఫ్ హీరానందాని' అభివృద్ధి చేసిన హీరానందాని ఎస్టేట్ టౌన్‌షిప్‌లోని సెంటారస్ టవర్‌లో ఉంది. ఈ భవనంలోని మూడు పక్కపక్కనే ఉన్న అంతస్తుల్లో యాక్సెంచర్ కార్యకలాపాలు నిర్వహించనుంది. ఈ లీజింగ్ ఒప్పందాన్ని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ జేఎల్ఎల్ ఇండియా కుదిర్చింది. ఈ ఏడాది థానేలో నమోదైన అతిపెద్ద కార్యాలయ లావాదేవీల్లో ఇది ఒకటిగా నిలిచింది. 21 అంతస్తుల సెంటారస్ భవనంలో మొత్తం నిర్మిత విస్తీర్ణం సుమారు 19 లక్షల చదరపు అడుగులు. హీరానందాని ఎస్టేట్‌లోని 375 ఎకరాల టౌన్‌షిప్‌లో ఈ వాణిజ్య ప్రాజెక్టు ఉంది. ఇప్పటికే ఇక్కడ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (౦జూ), బీఎన్‌పీ పరిబాస్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, బేయర్ క్రాప్‌సైన్స్, వీవర్క్ వంటి ప్రముఖ సంస్థలు కార్యాలయాలను నిర్వహిస్తున్నాయి. పెద్ద కంపెనీలు ముంబై ప్రధాన ప్రాంతాలతో పాటు థానే, నవి ముంబై వంటి అభివృద్ధి చెందుతున్న వాణిజ్య ప్రాంతాల్లో భారీ కార్యాలయ స్థలాలను ఎంచుకుంటుండటానికి ఈ ఒప్పందం మరో ఉదాహరణ. ముఖ్యంగా ప్రతిభావంతులైన ఉద్యోగుల లభ్యత, మౌలిక సదుపాయాలు, ఖర్చుల పరంగా అనుకూలత వంటి అంశాలు ఈ ప్రాంతాలపై సంస్థల ఆసక్తిని పెంచుతున్నాయి. తాజా మార్కెట్ గణాంకాలు కూడా ముంబై ఆఫీస్ మార్కెట్‌లో డిమాండ్ కొనసాగుతున్నట్లు సూచిస్తున్నాయి. జేఎల్ఎల్ డేటా ప్రకారం 2026 జనవరి--జూన్ మధ్య ముంబైలో మొత్తం ఆఫీస్ లీజింగ్ 5.88 మిలియన్ చదరపు అడుగులకు చేరింది. ఇది 2025 ఇదే కాలంలోని 4.99 మిలియన్ చదరపు అడుగులతో పోలిస్తే 18 శాతం అధికం.



## నిత్యవసర సరుకు ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

**ఉరవకొండ,గుంతకల్లు నియోజకవర్గంలోని చెరువులకు నీళ్లు ఇవ్వండి**

**జిల్లాలో పశుగ్రాసం కొరత లేకుండా దానా కేంద్రాలను ఏర్పాటు చేయండి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ ని కోరిన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి..**



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 09 :** నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల సామాన్య మరియు మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థికభారం పడుతోందని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు నిత్యవసర ధరల పెరుగుదలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ వై. శివరామ రెడ్డి బుధవారం అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ ని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గత సంవత్సరంతో పోలిస్తే నిత్యవసర వస్తువుల ధరలు,కూరగాయల ఆకాశాన్ని అంటాయని, ముఖ్యంగా కొందరు దళారి వ్యాపారులు బ్లాక్ మార్కెట్లో సరుకులు తరలించడం మూలంగా సామాన్యులకు అందనంత స్థాయికి ధరలు పెరిగిపోయాయని, వీటిని కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని వెంటనే ప్రభుత్వం చౌక దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ చేపట్టాలని, దళారీ వ్యవస్థ పై క్రమం తప్పకుండా నిఘాఉంచి పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్సీ కోరారు. రైతాంగాన్ని ఆదుకోండి జిల్లాలో 'ఎల్ నినో' ప్రభావం మరియు వర్షాభావం కారణంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని , సెప్టెంబర్ మొదటి వారం గడిచినప్పటికీ తగినంత వర్షపాతం నమోదు కాక; బోరుబావులు ఎండిపోతున్నాయని పంటలు పండించలేని పరిస్థితి నెలకొంది మరియు ఎండిపోతున్న తమ తోటలను కాపాడుకోవడంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా పశువులకు మేత మరియు తాగునీరు లభించడం లేదు, దీనివల్ల పశువులు మరణిస్తున్నాయని ఈ పరిస్థితుల్లో, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి జాయింట్ కలెక్టర్ ను కోరారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించి, యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. పశుగ్రాసం కొరతను తీర్చడానికి జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ దానాకేంద్రాలను ఏర్పాటు చేయడం మరియు పశువుల కోసం నీటి తొట్టెలను నిర్మించడం యుద్ధ ప్రాతిపదికన జరగాలి. సమస్యల పరిష్కారానికి హంద్రీ-నీవా నీటిని కాలువల ద్వారా మళ్లించి జిల్లాలోని చెరువులు మరియు కుంటలను నింపాలి. ఈ చెరువులు, కుంటలు నీటితో నిండితే కనీసం పశువులకైనా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉరవకొండ మరియు గుంతకల్లు నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాలలో 21 చెరువులు మరియు ఇతర కుంటలు ఉన్నాయి. వీటిని హెచ్ ఎన్ ఎస్ ఎస్ నీటితో నింపే అవకాశం ఉంది. వీటిని యుద్ధ ప్రాతిపదికన నింపితే ఆయా నియోజకవర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కరువు వల్ల దెబ్బతిన్న పంటలకు పెట్టుబడి రాయితీలు అందించాలి. అలాగే, బ్యాంక్ రుణాలను మాఫీ చేయడం మరియు రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయడం వంటి చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని వై శివరామిరెడ్డి కోరారు.

## 16 లక్షల ఎకరాలు 22ఏ జాబితా నుంచి తొలగింపు

-మొదటిపేజీ తరువాయి

బాధ్యత కింద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అభివద్ధి చేస్తేనే సంపద సష్టికి ఆస్కారం ఉంటుందని జీవన ప్రమాణాలు పెంచి అంతా గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. ప్రతీ నెలా 9 తేదీనే మీ భూమి-- మీ హక్కు కార్యక్రమానికి హాజరై రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. భూమిపై రైతులు, యజమానులకు హక్కులు కల్పించేలా కూటమి ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. గత పాలకులు రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి వ్యవస్థను ధ్వంసం చేశారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి ప్రజల భూముల్ని కాజేసే ప్రయత్నం చేశారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసేశామని తెలిపారు. గత పాలకులు రీసర్వే పేరుతో అనేక ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని.. పూర్వీకుల నుంచి వచ్చిన వారసత్వ భూములపై కూడా తమ ఫోటోలు వేసుకున్నారని అన్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదన్నారు. ఇష్టం లేని వ్యక్తుల భూముల్ని, ఆస్తుల్ని 22ఏ జాబితాలో చేర్చి ఇబ్బందులు పెట్టారన్నారు. అందుకే పటిష్టంగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి ఎక్కడా అవకతవకలు లేకుండా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ఇస్తున్నామన్నారు. ఈ--కేవైసీ, క్యూఆర్ కోడ్ , బ్లాక్ చెయిన్ టెక్నాలజీ లాంటి భద్రతా ఫీచర్లను పెట్టి పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని అన్నారు.

## గోదావరి పుష్కరాలకు కొత్త రోడ్లు

-మొదటిపేజీ తరువాయి

పునరుద్ధరణ పనుల కోసం రూ. 300 కోట్ల నిధులకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపిందని రాష్ట్ర రోడ్లు, భవనాల (ఖ--ఆ) శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. గోదావరి పరిసర ప్రాంతాల్లోని 6 జిల్లాల్లో పూర్తిగా దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించడానికి, భక్తుల ప్రయాణాన్ని సుగమం చేయడానికి యుద్ధ ప్రాతిపదికన ఈ నిధులను కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. గోదావరి తీర, పరిసర ప్రాంతాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పోలవరం, ఏలూరు జిల్లాల్లో రహదారుల అభివద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ జిల్లాల పరిధిలోని 78 రోడ్లను అభివద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మంజూరైన రూ. 300 కోట్ల నిధులతో ఈ 6 జిల్లాల వ్యాప్తంగా దాదాపు 431 కిలోమీటర్ల పొడవైన స్టేట్ హైవేలు ( ఏ), జిల్లా ప్రధాన రహదారులను అభివద్ధి చేయనున్నారు. స్టేట్ హైవేల ( ఏ) పనులకు సంబంధించి 275 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 41 రోడ్ల పనుల కోసం రూ. 185.75 కోట్ల నిధులు కేటాయించారు. జిల్లా ప్రధాన రహదారులకు (వీఈఖ) లకు సంబంధించి 155 కిలోమీటర్ల మేర గల 37 కీలక రహదారుల అభివద్ధి కోసం రూ. 114.25 కోట్ల నిధులను ఖర్చు చేయనున్నారు. గోదావరి పుష్కరాల వంటి ఆధ్యాత్మిక వేడుకకు దేశ వ్యాప్తంగా భారీగా వచ్చే భక్తులకు ఎలాంటి ట్రాఫిక్, ప్రయాణ ఇబ్బందులు కలగకుండా, ఈ రూ. 300 కోట్ల నిధులతో గోదావరి తీర ప్రాంత రహదారుల రూపురేఖలను పూర్తిగా మారిపోతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇ--గవర్నెన్స్.. ఫైళ్ల పరిష్కారం.. ఇదే అజెండా

-మొదటిపేజీ తరువాయి

పాటు మంత్రులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, విభాగాధిపతులు పాల్గొననున్నారు. 7వ కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యల నివేదికతోనే మొదటి రోజు సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆర్థిక వద్ధి, సంక్షేమం, మానవాభివద్ధి, సాంకేతికత, పెట్టుబడులు, శాంతిభద్రతలు లాంటి కీలక విభాగాల వారీగా సమీక్షించనున్నారు. అలాగే ప్రభుత్వ సేవలు, వివిధ పథకాల అమలు వంటి వాటిపై క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్నారు. మొదటి రోజున జీఎస్డీపీ, స్వర్ణాంధ్ర విజన్‌కు జిల్లాస్థాయి రోడ్‌మ్యాప్‌లపై సమీక్షిస్తారు. అదే విధంగా సూపర్ సిక్స్ పథకాలు, తాగునీరు, గహనిర్మాణం, ఆరోగ్యం, విద్యా రంగంలో పురోగతి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, జలధార, జిల్లాల బెస్ట్ ప్రాక్టీసెస్ సదస్సులో పలువురు కలెక్టర్లు ప్రదర్శిస్తారు. ఇక రెండో రోజు సదస్సులో ఇ--గవర్నెన్స్, ఫైళ్ల పరిష్కారం, ఆర్టీజీఎస్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, జిల్లాల వారీ ర్యాంకింగ్స్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, నైపుణ్యాభివద్ధి ఎస్సీ, ఎస్టీ,

# మచ్చలేని చంద్రబాబును 53 రోజులు నిర్బంధించారు

**చంద్రబాబు అరెస్టుతోనే జగన్ ఓటమి-
తెలుగుదేశం నాయకులు**



**అంకుశం న్యూస్,ధర్మవరం, సెప్టెంబర్:9:** సరిగ్గా మూడేళ్ల క్రితం అప్పటి ప్రతిపక్ష నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన ఆంధ్ర ప్రదేశ్ ని మూడుసార్లు ముఖ్యమంత్రిగా పరిపాలించిన మచ్చలేని విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి జగన్మోహన్ రెడ్డి తన కక్ష పూరిత ధోరణి నిరూపించుకున్న రోజని తెలుగుదేశంపార్టీ నాయకులు అన్నారు.చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు జరిగి నేటికీ సరిగ్గా మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు గాంధీనగర్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 9న నంద్యాలలో ఎన్నికల ప్రచారంలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు ని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరిగిందని తన సిఐడి అధికారులతో అర్ధరాత్రి 12 గంటల సమయంలో బ్రిటీష్ పాలనను తలపించే విధంగా దాదాపు 300 మంది పోలీసులు,పోలీసు అధికారులతో చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం 53 రోజులు అక్రమంగా చంద్రబాబు నాయుడు ని జైలులో నిర్బంధించడం తదనంతర పరిణామాలు ప్రజలకు అందరికీ తెలిసిన విషయమేనని,ఆనాటి అక్రమ అరెస్టుతో రాష్ట్రం అగ్నిగుండంలా మారిందని,బాబు అరెస్టుతో దేశం మొత్తం చంద్రబాబు నాయుడుకి అండగా నిలబడిందని,ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో దిగ్భ్రాంతికి గురయ్యారని,అనంతరం గౌరవ హైకోర్టు కూడా ఇది అక్రమ అరెస్టేనని దీనిపై ఎటువంటి ఆధారాలు లేవని కేసును కొట్టివేయడం జరిగిందని తెలుగుదేశంపార్టీ నాయకులు పేర్కొన్నారు.జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సూట్ కేస్ కంపెనీలు పెట్టి వేలకోట్లు ప్రజా ధనం అక్రమంగా అర్జించి 11 ఈడీ కేసులు,45 వేల కోట్ల ఈడికి ప్రజాధనం అటాచ్మెంట్ ఉన్నటువంటి ముఖ్యమంత్రి తన కేసులను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు నాయుడు పై బురద జల్లితే అది ప్రజలు నమ్ముతారనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు ని ఆరోజు అక్రమంగా అరెస్టు చేశారని చంద్రబాబు ఆరెస్టుతోనే జగన్ ఓటమి ఖరారు అయిందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు.ఇప్పటికీ జగన్మోహన్ రెడ్డి తన కక్షపూరిత ధోరణిని మార్చుకోకుండా ప్రతిపక్ష నేతగా కూడా ప్రభుత్వంపై పలు రకాల అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమని వీటిని అన్నింటిని తెలుగుదేశంపార్టీ నాయకులు తిప్పి కొట్టే శక్తి ధైర్యం ఉందని,భవిష్యత్తులో నారా చంద్రబాబు నాయకత్వంలో యువ నాయకుడు నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో,పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తామని భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి తన నియోజకవర్గంలో కూడా గెలవడం అసాధ్యమని ఈ సందర్భంగా తెదేపా నాయకులు స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు 53 రోజులు నిర్బంధించినందుకు నిరసనగా ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 53 దీపాలతో నిరసన తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెదేపా నాయకులు పేర్కొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు 3ఏళ్లయిన సందర్భంగా దీపాలు వెలిగించిన సునీత

**ఆ రోజు పోరాటాల్ని మరోసారి గుర్తు చేసిన ఎమ్మెల్యే సునీత**



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 9** 2023 సెప్టెంబర్ 09వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్కిల్ కేసులో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లైన సందర్భంగా స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించారు. ఆ రోజు జరిగిన సంఘటనలను ఆమె గుర్తు చేసుకున్నారు. సరిగ్గా ఎన్నికల ముందు ఎలాగో ఇక గెలవలేమన్న ఉద్దేశ్యంతో అప్పటి సైకో సీఎం జగన్ రెడ్డి చంద్రబాబును అత్యంత దుర్మార్గంగా అరెస్ట్ చేయించారన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన 73 ఏళ్ల సీనియర్ నాయకుడిని ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా అరెస్ట్ చేశారన్నారు. దీనిపై ప్రతి తెలుగు వాడి గుండె గాయపడిందన్నారు. పెద్దాయన అరెస్ట్ తో కొందరు గుండె ఆగి చనిపోయారన్నారు. అనంతపురం జిల్లాలో మరీ ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి ప్రజలు కదిలి వచ్చి నిరసన కార్యక్రమాలు చేశారన్నారు. 53రోజుల పాటు అలుపెరగకుండా దీక్షలు, నిరసనలు చేశారన్నారు. అప్పట్లో పోలీసులు మహిళలని కూడా చూడకుండా తీవ్రంగా అమానించారని గుర్తు చేశారు. మహిళలపై కూడా కేసులు పెట్టిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. చివరకు నిజం గెలిచిందని.. ఆయన తప్పు చేయలేదని అప్పట్లో కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఆ తర్వాత కేసు కూడా కొట్టివేశారన్నారు. ఒక అబద్ధాన్ని నిజం చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబును అరెస్ట్ చేయించారని ఆ ఫలితాన్ని జగన్ అనుభవించాడని.. ఆయన్ని 11స్థానాలకు ప్రజలు పరిమితం చేశారన్నారు. భవిష్యత్ లో కూడా ఆ పార్టీ కోలుకునే పరిస్థితిలో లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు యావత్ రాష్ట్ర ప్రజలు మొత్తం అండగా ఉన్నారని.. ఆయన చేసిన సేవకు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## ధర్మవరంలో నూతన యోగ సాధన మందిరము ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్...



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 9** ధర్మవరం 2047 నాటికి వికసిత్ భారత్, రాష్ట్రంలో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన నూతన యోగా మందిర ప్రారంభ సభలో మాట్లాడుతూ ఈ లక్ష్య సాధనలో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. ఆరోగ్యం ఉంటేనే సంపద, సంతోషం ఉంటాయి. యోగా కేవలం వ్యాయామం కాదు.. ఆరోగ్యకరమైన జీవన విధానం. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి అని మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కగ్గోలు హరీష్ బాబు,ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ధర్మవరం యోగ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి, సత్య సాయి జిల్లా క్రీడల అధికారి కిషోర్, సత్రసాల ప్రసన్నకుమార్, బంధనాతం సూర్యప్రకాష్, ఓంశాంతి సిస్టర్ రాధమ్మ, కట్టా రవికుమార్, కోనాపురం సాయిప్రసాద్, ఈశ్వరయ్య, పవన్ నాయక్, యోగ గురువులు, యోగ సాధకులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమలలో బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు






**15న శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం
తిరుమలకు వచ్చే భక్తులకు తొలిసారిగా లైఫ్ ఇన్సూరెన్స్
భాషా, సాంస్కృతిక అభివృద్ధికి టీటీడీ సహకారం :
టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు**

**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 9** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తోందని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో బుధవారం ఛైర్మన్ అధ్యక్షతన టీటీడీ పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రతో కలిసి ఛైర్మన్ మీడియాకు వెల్లడించారు. టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు మాట్లాడుతూ తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నాం. అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.

ఈ నెల 14వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.

సెప్టెంబర్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తాం.

సెప్టెంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రిగారి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం.

అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీ స్వామివారి పెద్దశేష వాహన సేవలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. రిలయన్స్ సంస్థ టీటీడీకి విరాళంగా అందించిన 25 ఎలక్ట్రిక్ బస్సులను

సెప్టెంబర్ 16న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు.

అదే కార్యక్రమంలో 2027 సంవత్సరానికి సంబంధించిన టీటీడీ క్యాలెండర్లు, డైరీలను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు.

భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ 10 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుతున్నాం.

బ్రహ్మోత్సవాల్లో దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలతో పాటు సింగపూర్, జర్మనీ దేశాల నుంచి కళాకారులు పాల్గొననున్నారు. భక్తుల భద్రతకు 3,000 మంది పోలీసులతో పాటు 2,500 మంది టీటీడీ నిఘా, భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నాం. తిరుమలలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు 3,000 నుంచి 3,300 మంది సిబ్బందిని నియమిస్తున్నాం. ఈ ఏడాది గరుడసేవకు గతేడాదితో పోలిస్తే 15 నుంచి 20 శాతం మంది భక్తులు అదనంగా వచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

గరుడసేవ రోజున గతేడాది 6.13 లక్షల మందికి అన్నప్రసాదం అందించగా, ఈసారి 9.30 లక్షల మందికి అన్నప్రసాదం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఇది గతేడాదితో పోలిస్తే 52 శాతం అదనం. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.దర్శనం, వసతి, అన్నప్రసాదం, రవాణా, భద్రత, వైద్యం, పారిశుద్ధ్యం, విద్యుత్, పుష్పాలంకరణలు తదితర అన్ని విభాగాల్లో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం, సురక్షితమైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించడమే టీటీడీ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా టీటీడీ, పోలీస్, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పటిష్టమైన, సమగ్ర ఏర్పాట్లు చేపట్టింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించేందుకు టీటీడీ సిద్ధంగా ఉంది ఈ సమావేశంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, జేఈవోలు డా.ఎ.శరత్, ప్రభల గోపినాథ్, సివిఎస్వో కే వి మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 9 :** జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రసన్న భారతి ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనీఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె స్వచ్ఛ ఆసుపత్రి -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంనకు సంబంధించిన సూచికలు పరిశీలించి వాటిని ఇంకా మెరుగు పరచాలని సూచించారు.రికార్ధులు పరిశీలించి అన్ని కార్యక్రమాలలో లక్ష్యాలకు అనుగుణంగా మెరుగుపర్చాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటేష్ నాయక్, సి హెచ్ ఓ నాగరంగయ్య, సూపవైజర్ శేఖర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు ధరలను తగ్గించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం




**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 9 :** నిత్యవసర సరుకుల ధరలను తగ్గించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిపిఐ నాయకులు పేర్కొన్నారు.ప్రజలపై ధరల భారాన్ని మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చెన్నారాయుడు మాట్లాడుతూ 2014 నుంచి నిత్యావసర ధరలు నిరంతరం పెరుగుతూ పేదలు, కార్మికులు, రైతులు, చిరువ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలపై పెనుభారం మోపుతున్నాయని ఆరోపించారు. బియ్యం, పప్పుధాన్యాలు, వంటనూనె, పాలు, చక్కెర, ఉప్పు ధరలు మండిపోతున్నాయని, కూరగాయల ధరలు సామాన్యులకు అందకుండా పోతున్నాయన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను సైతం నియంత్రించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంతో పాటు నల్లబజారు,అక్రమ నిల్వలు,కృత్రిమ కొరతను అరికట్టాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గన్నే మల్లేష్, హనుమంతు, ఆంజనేయులు, నవీన్‌కుమార్,కాజా,నూర్జహాన్, వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ పార్లమెంట్ ఉభయ సభలలో ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలి

**బిజెపి రాష్ట్ర యువజన మోర్చా కార్యదర్శి మూడ్.కేశవ నాయక్**



అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 9 : అసెంబ్లీ,పార్లమెంట్,ఉభయ సభలలో ఎస్టీలకు ప్రాతినిధ్యం వహించేలా చర్యలు చేపట్టాలని ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ సొల్ల బుజ్జిరెడ్డిని కలిసి బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి మూడ్.కేశవ నాయక్ కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6% రిజర్వేషన్ ప్రకారం 294 అసెంబ్లీ స్థానాలుగాను 18 స్థానాలును ఎస్టిలకు కేటాయించిన,అన్ని స్థానాలు ఏజెన్సీ ప్రాంతాల్లో కేటాయించారు.1962 సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో కావలి స్థానాన్ని,అనంతపురం జిల్లాలో కదిరి స్థానాలు ఎస్టీలకు కేటాయించారు. తర్వాత మైదాన ప్రాంతాల్లోని గిరిజనులకు అసెంబ్లీలో కానీ పార్లమెంట్లో కానీ, రాజ్యసభలో గానీ,శాసనమండలిలో కానీ,ఎస్టీలకు స్థానాలు కేటాయించలేదని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత 175 అసెంబ్లీ స్థానాలుగాను 6% రిజర్వేషన్ ప్రకారం 11 అసెంబ్లీ స్థానాలు కేటాయించవలసి ఉండగా ఏడు స్థానాలను ఎస్టిల కేటాయించారు.అవి కూడా ఏజెన్సీ ప్రాంతం వారికి ఇచ్చినారు.ఆ విధంగా 4 అసెంబ్లీ స్థానాలు ఎస్టీలు,1పార్లమెంట్ స్థానం కూడా కోల్పోవడం జరిగిందన్నారు. ఎస్టిలకు జిల్లా యూనిట్ గా,తీసుకొని గిరిజనులకు రాష్ట్రాన్ని యూనిట్గా తీసుకోవడం వలన మైదాన ప్రాంత గిరిజనులు చట్టసభలలో ప్రాతినిథ్యం కోల్పోయిన్నారని తెలిపారు. 2026 సంవత్సరంలో వచ్చే డెలిమిటేషన్ లో అయిన మైదాన ప్రాంత గిరిజనులకు అసెంబ్లీ,,పార్లమెంట్, ఉభయ సభలలో ప్రాతినిథ్యం కల్పించి న్యాయం చేయలని కోరారు.

## టిడిపి మహిళా నాయకురాలు పై దాడికి ప్రయత్నించిన వారిపై కేసు నమోదు

**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 9** గత కొన్ని రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మన్నేరు కొండమ్మ పరమేష్ ఇంటి దగ్గరకు వెళ్లి ఆదినారాయణ, కుమారులు, దాడి చేసేందుకు ప్రయత్నించి దుర్భాషలాడారు. దీంతో మహిళ నాయకురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఆదినారాయణ కుమారులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం..

# ప్రతిభను వెలికితీస్తాం






**మంత్రి సత్యకుమార్ యాదవ్**

**క్రీడల్లో గెలుపే కాదు.. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలే**

**అంకుశం న్యూస్ ధర్మవరం, సెప్టెంబర్ 09:--** తిరుపతిలో ఆగస్టు 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహించిన అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్--2026 టైటిల్ పోటీల్లో సత్యసాయి జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో చాటారు. ఈ పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో సత్యసాయి జిల్లా బాలికల హాకీ జట్టు అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. అదే విధంగా అండర్-23 బాలుర విభాగంలో సత్యసాయి జిల్లా బాలుర హాకీ జట్టు హోరాహోరీగా పోరాడి ద్వితీయ స్థానాన్ని సాధించి రన్నరప్‌గా నిలిచింది. జిల్లా స్థాయిలో శిక్షణ పొంది రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజయాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అభినందించారు. విజేతలైన బాలికల జట్టు, రన్నరప్‌గా నిలిచిన బాలుర జట్టు సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... క్రీడల్లో విజయం సాధించడం ద్వారా క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల మరింత పెరుగుతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ, అవసరమైన ప్రోత్సాహం అందిస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందన్నారు. అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్--2026లో సత్యసాయి జిల్లా బాలికల జట్టు ఛాంపియన్‌గా, బాలుర జట్టు రన్నరప్‌గా నిలవడం జిల్లాకు మరి ముఖ్యంగా ధర్మవరానికి గర్వకారణమని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని సత్యసాయి జిల్లా పేరును, ధర్మవరం పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టాలని క్రీడాకారులకు ఆయన ఆకాంక్షించారు.

# హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన కోసం

# కళాజాత కార్యక్రమాలు ప్రారంభం





**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు**

**అంకుశం న్యూస్‌అనంతపురం, సెప్టెంబర్ 9:-** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి (ఏపీశాక్స్) ప్రాజెక్టు డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న కళాజాత కార్యక్రమాలను బుధవారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఈరోజు పచ్చజెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి నివారణ, ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్స పొందడం, అలాగే హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షను నివారించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 26 ప్రాంతాల్లో రెండు కళాజాత బృందాలు వీధి నాటకాలు, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు హెచ్ఐవీ/ఎయిడ్స్‌కు సంబంధించిన అవగాహన కల్పిస్తాయన్నారు . ఈ కార్యక్రమాలు జిల్లాలోని సుమారు 20 మండలాల్లో నిర్వహించబడనున్నాయి.

జిల్లా ఎయిడ్స్, టీబీ మరియు కుష్ఠ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన వైద్య సేవలను వినియోగించుకోవడం, అలాగే వ్యాధి పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవడం కోసం ఈ అవగాహన కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు .

ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ జి.వి. రమణ, డా. శివ రెడ్డి, గావజూతీశీంఎ నాగన్న, దిశ నారాయణ స్వామి , లింక్ వర్కర్స్ ప్రోగ్రాం డి.ఆర్.పీ. రమేష్ యాదవ్, టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రాం సిబ్బంది, లింక్ వర్కర్స్ ప్రోగ్రాం సిబ్బంది మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్లా బొజ్జి రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 9** : అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్లా.బోజ్జి రెడ్డిని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి మూడ్. కేశవ నాయక్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి గణేష్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎస్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి వివరించి తెలియజేశారు.

## రెగ్యులర్ అయ్యేంతవరకు 100% గ్రాస్ శాలరీ చెల్లించాలి అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఉద్యోగస్తులు



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:9:** ఏళ్ల తరబడి ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో అంకితభావంతో,బాధ్యతతో ప్రజలకు సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇప్పటికీ శాశ్వత ఉద్యోగ భద్రత లేకపోవడం ఎంతో బాధాకరం అనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొందరు స్టాఫ్ నర్సులు మాట్లాడుతూ మాకు ప్రభుత్వం ఇస్తున్న చాలీచాలని జీతాలతో జీవితాన్ని నెట్టుకు రావడం చాలా భారంగా ఉంది అని మాకు రెగ్యులర్ అయ్యేంతవరకు 100% గ్రాస్ శాలరీ చెల్లించాలని తెలియజేశారు.లేనిప క్షంలో మా న్యాయమైన పోరాటం ఆపమని తెలియజేశారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం



**సింగనమల అంకుశం న్యూస్ సెప్టెంబర్ 9** ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల రెడ్డి ఆరోపించారు. బుధవారం సింగనమల మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను0 అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ముఖ్యంగా రైతులు, కూలీలు, మహిళలు, పేదల సమస్యలపై ప్రభుత్వం తగిన దృష్టి సారించడం లేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తే వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రజల తరఫున పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వంశీ గోకుల రెడ్డి హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన గిరిజనులకు పక్కా ఇల్లు, భూమి కేటాయించాలి

**రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి**



**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 9:-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఈ పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందేటట్లు చూడాలని రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి గారు అనంతపురం జిల్లా, పామిడి మండలం, పాల్యం తండాలో గిరిజన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి మాట్లాడుతూ.... అనంతపురం జిల్లాలో ఎక్కువగా గిరిజన తండాలు ఉన్నాయని గిరిజన ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన లేక వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. అధికారులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి గిరిజనులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు వారికే అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. చెయ్యని నేరానికి కొంతమంది పోలీస్ అధికారులు గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి వారిని ఇబ్బంది పెట్టడం జరుగుతోందని ఇలాంటి కేసులు తమ దృష్టికి వచ్చినట్లయితే పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఏమీ తెలియని గిరిజన అమాయకులపై అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరమన్నారు. విద్యా ఉద్యోగాలలో గిరిజనులకు కేటాయించిన కోటాలో ఎటువంటి అన్యాయం జరగరాదన్నారు. జిల్లాలో చాలామంది ఎస్సీ ఎస్టీలకు ఇప్పటివరకు కూడా స్మశాన వాటికలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను రెవెన్యూ అధికారులు సీరియస్గా తీసుకొని వెంటనే ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలన్నారు. జిల్లాలో చాలామంది గిరిజనులకు పక్కా ఇల్లు లేక పూరి గుడిసెలలో నివాసం ఉంటున్నారని ఇలాంటి వారందరికీ వెంటనే పక్కా ఇల్లు మంజూరు చేయించాలన్నార ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ తో పాటు ఎస్టి కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప, కె మల్లేశ్వరరావు లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి ఈ సమస్యలన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, ఎస్టీ నాయకులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



**అంకుశం న్యూస్,కదిరి, సెప్టెంబర్:9:** కదిరి మండలం కె.బత్తలపల్లి రెవెన్యూ గ్రామంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం బుధవారం కె.బతలపల్లి లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి వి.రెడ్డి శేఖర్,తహశీల్దార్, (కదిరి )హాజరై అర్హులైన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కె. బత్తలపల్లి రెవెన్యూ గ్రామానికి సంబంధించి మొత్తం 368 పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు అయినట్లు తెలిపారు.పట్టాదారు పాసు పుస్తకాలు భూ యజమానులకు ఎంతో ప్రాముఖ్యత కలిగినవని,వాటిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.భూ సంబంధిత సేవలను రైతులకు సులభతరంగా అందించేందుకు రెవెన్యూ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,గ్రామ నాయకులు,రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు ధరల తగ్గించాలి సిపిఐ




**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:9:** వంటనూనె ధరలు పెంపు రెట్టింపుకుపైగా పెరగడం,ఉల్లిపాయ ధర దాదాపు రెట్టింపు కావడం,బియ్యం, కందిపప్పు,చక్కెర, టమాటా ధరలు పెట్రోల్ గ్యాస్ గణనీయంగా పెరగడం ప్రజలపై పడుతున్న ధరల భారానికి నిదర్శనమన్నారు.ధరలు ఇంత భారీగా పెరుగుతుంటే , ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప పట్టణ కార్యదర్శి ఇలియాకత్ ఆలీ ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెబుతున్నప్పటికీ,మార్కెట్‌లో ధరల మంట ఎందుకు అదుపులోకి రావడం లేదని ప్రశ్నించారు.ప్రభుత్వాలు ధరలను పర్యవేక్షిస్తున్నామని చెబుతున్నా ప్రజల కొనుగోలు శక్తి,కుటుంబాలపై పడుతున్న భారాన్ని పట్టించుకోవడం లేదన్నారు.నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని,బ్లాక్‌మార్కెట్,అక్రమ నిల్వలు,కృత్రిమ కొరతను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.అక్రమంగా నిల్వలు చేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని,మార్కెట్‌పై సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.రైతు నుంచి వినియోగదారుడి వరకు మధ్యలో ఉన్న దళారీ వ్యవస్థను నియంత్రించి రైతుకు గిట్టుబాటు ధర,వినియోగదారుడికి సరసమైన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పెట్రోల్, డీజిల్‌పై పన్నుల భారాన్ని తగ్గించి రవాణా ఖర్చులను తగ్గించాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.ఇంధన ధరలు,రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలపై అదనపు భారం పడుతోందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఆదినారాయణ సిపిఐ నాయకులు భాస్కర్,షబ్బీర్, బాబావలి,శివశంకర్ మహిళా సంఘం హరిత లక్ష్మీ నరసమ్మ ఆదిలక్ష్మి మాధవి శాంతి సబియా రేష్మ ఆలియా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు